SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022

చీకటి కమ్ముకున్న బతుకులకు బీమా ఆసరా

★ శ్రీ పవన్ కళ్యాణ్ సంకల్పంతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు బీమా ధీమా

★ జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అంటే ఓ కుటుంబం. కష్టం వచ్చినపుడు నేనున్నానని భరోసా ఇచ్చే గొప్ప ఆత్మ బంధువు. కార్యకర్తలను కేవలం రాజకీయం కోసమో, పార్టీ కార్యక్రమాల కోసమో మాత్రమే చేర్చుకునే పద్ధతి మొదటి నుంచి జనసేన పార్టీలో లేదు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు కష్టంలో కన్నీళ్లు తుడిచేందుకు, వారికి ఆర్థిక దన్ను అందించేలా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సంకల్పం నుంచి పుట్టిన కార్యకర్తల ప్రమాద బీమా పథకం తోడుగా నిలుస్తోంది. ఇంట్లో కుటుంబ సభ్యులను పోగొట్టుకొని, దుఃఖంలో ఉన్న ఎందరికో ఓ ఆలంబన అవుతోంది. జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీలక కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించినా, తీవ్రంగా గాయపడినా ఇచ్చే ప్రమాద బీమా చెక్కులను జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సోమవారం పలువురికి అందజేశారు.

★ కూలీ చేసి ఇంటికి వస్తూ... మృత్యుఒడికి

పాత గుంటూరు, ఎన్.ఎం.పేటకు చెందిన శ్రీ దురిశాల భిక్షపతి సగటు కూలీ. పొగాకు కంపెనీలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చే పేద బతుకు. ఈ ఏడాది ఫిబ్రవరి 22వ తేదీన ఎప్పట్లాగే కూలీ పనికి వెళ్లి రోజంతా కష్టపడి... తిరిగి సైకిల్ పై ఇంటికి వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అత్యంత వేగంగా వచ్చి అతడ్ని ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన శ్రీ భిక్షపతి మృతి చెందారు. శ్రీ భిక్షపతికి భార్య సరళ, కొడుకు శ్రీనివాసరావు ఉన్నారు. ఇంటి పెద్దను కోల్పోయి వేదనలో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థిక అవసరాలు, అప్పులు తీర్చుకునేందుకు జనసేన పార్టీ తరపున క్రియాశీలక సభ్యుడైన శ్రీ భిక్షపతికి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సోమవారం అందజేశారు. స్వయంగా పాత గుంటూరులోని వారి ఇంటికి వెళ్లి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రస్తుత కుటుంబ పరిస్థితి ఏమిటని ఆరా తీశారు. చాలా అప్పుల్లో ఉన్నామని, శ్రీ భిక్షపతి మృతి తర్వాత కుటుంబ భారం కూడా ఎక్కువైందని మృతుడి భార్య శ్రీమతి సరళ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరపున బీమా చేయించి భరోసా ఇచ్చిన ఈ సొమ్ము తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని, శ్రీ భిక్షపతి కొడుకు శ్రీనివాసరావు తెలిపాడు. ముందు చూపుతో కార్యకర్తల కోసం బీమా చేయించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

★ ప్రమాదంలో గాయపడిన వారికి ఆర్థిక అండ

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి సంబంధించిన చెక్కులను శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెనాలిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గం, అచ్చల తాడిమర్రు గ్రామానికి చెందిన శ్రీ వేంపాడు రామసుబ్బారావు అనే 65 ఏళ్ల క్రియాశీలక కార్యకర్త ప్రమాదంలో గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన రూ. 50 వేల మెడి క్లెయిమ్ చెక్కును శ్రీ రామ సుబ్బారావుకు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అందజేశారు. పొన్నూరు నియోజకవర్గం, చేబ్రోలు మండలం, గుండవరం గ్రామానికి చెందిన శ్రీ తుపాకుల నాగబాబు జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యుడు. ఈ ఏడాది మార్చిలో అతడు విద్యుత్ పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. నాగబాబు ఆస్పత్రి ఖర్చులకు సంబంధించి రూ.23,963 బీమా సొమ్ము చెక్కును శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఆ కుటుంబానికి అందజేశారు.

★ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నాయుబ్ కమల్ కు పరామర్శ

పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నాయుబ్ కమల్ ను శ్రీ నాదెండ్ల మనోహర్ గారు గుంటూరులో పరామర్శించారు. శ్రీ కమల్ సోదరుడు శ్రీ షేక్ అఫ్జల్ బాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. క్లిష్ట సమయంలో మనో ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదె వెంకటేశ్వర రావు, గుంటూరు నగర అధ్యక్షుడు శ్రీ నేరెళ్ళ సురేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ మార్కండేయ బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ బండారు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022

జనసేనలోకి పలువురు నాయకుల చేరిక



★ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి, వర్గాల నుంచి నాయకులు పార్టీలో చేరుతున్నారు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి సమక్షంలో పలువురు నాయకులు వివిధ జిల్లాల నుంచి వచ్చి పార్టీలో చేరారు. వారికి శ్రీ మనోహర్ గారు జనసేన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో మన్యం జిల్లా పాలకొండ నియోజక వర్గం నుంచి బ్యాంకు అధికారిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన శ్రీ కూరంగి నాగేశ్వరరావు, వైసీపీ నుంచి శ్రీజల్లు సోంబాబు, శ్రీమతి శ్రీదేవి, పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీ గర్భాన సత్తిబాబు, శ్రీ రవిరాజ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలానికి చెందిన వైసీపీ మండల నాయకులు శ్రీ కొమరాల రమేష్ జనసేన పార్టీలో చేరారు. పార్టీ నాయకులు శ్రీ అంజిబాబు, శ్రీ మట్టా వీరభద్రరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నెల్లూరు నగరం నుంచి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఎస్.షబ్బీర్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేను సుజాత జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడి పని చేయాలని కోరారు.

★ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు కుటుంబానికి పరామర్శ

జనసేన పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు తండ్రి శ్రీ నాగేశ్వరావు ఇటీవల స్వర్గస్తులయ్యారు. సోమవారం సాయంత్రం మంగళగిరిలోని శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వారి కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీ నాగేశ్వరరావు గారికి అంజలి ఘటించారు. శ్రీ శ్రీనివాసరావుకు ధైర్యం చెప్పారు. శ్రీ నాగేశ్వరరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

జనంకోసం జనసేన 288వ రోజు

వన రక్షణలో భాగంగా 1200 దానిమ్మ మొక్కల పంపిణీ

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 288వ రోజులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర ఆధ్వర్యంలో జనసేన వనరక్షణ దానిమ్మ మొక్కల పంపిణీ కార్యక్రమం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం 1200 మొక్కల పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 61245 దానిమ్మ మొక్కల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గోకవరం మండల ప్రధాన కార్యదర్శి కొమరపు శివ, గోకవరం మండల సంయుక్త కార్యదర్శి పప్పల శ్రీనివాస్, మల్లవరం గ్రామ అధ్యక్షులు గంటా వీరబాబు(జి వి నాయుడు), గ్రామ ఉపాధ్యక్షులు గోళ్ళ విజయ్, గ్రామ ఉపాధ్యక్షులు కర్ణం బుజ్జి, గ్రామ ప్రధాన కార్యదర్శి మడగల సన్యాసిరావు, గ్రామ కార్యదర్శి బొద్దపు నాగు, గ్రామ కార్యదర్శి చింతపల్లి మౌళి(కాటమస్వామి), గ్రామ సంయుక్త కార్యదర్శి పడాల వీరబాబు, గుర్రం వీరవిష్ణు, బిజ్జపు సూర్యచంద్ర, సిగిరెడ్డి వీరబాబు, బొండల ఆంజనేయులు, గొరజాని రామకృష్ణ, పప్పల ప్రసాద్, యలంశెట్టి వేణు, కొట్టె శివ, ఇర్లపాటి రామకృష్ణ, దండుపాటి దుర్గాప్రసాద్, గళ్ళ కృష్ణ, తోట దుర్గాప్రసాద్, గుర్రం వెంకటేష్, ఉటకట్ల అప్పారావు, అడ్డూరి సూరిబాబు, గుర్రం వీరబాబు, శివరామపట్నం గ్రామం నుండి ఈత గంగాధర్, ములగాడ ప్రసాద్, గాబు శంకర్, నారపరెడ్డి వీరబాబు, రాకోటి సతీష్, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లభశెట్టి నాని లకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రగిరి మండలంలో 'నాసేన కోసం – నా వంతు'

శతఘ్ని న్యూస్: చంద్రగిరి, పిఏసి సభ్యులు, జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాలమేరకు జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ సూచనలతో చంద్రగిరి మండలంలో స్థానిక మండల నాయకుల ఆహ్వానం మేరకు యువరాజ్ అద్వర్యంలో 'నాసేన కోసం – నా వంతు' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జనసైనికులు, నాయకులు, మెగాఅభిమానులు, జనసేన సానుభూతిపరులు, జనసేన మెంబర్షిప్ తీసుకున్న ప్రతి ఒక్క సైనికుడు జనసేనపార్టీ నాసేన కోసం నా వంతు కార్యక్రమంలో భాగస్వాములై తమవంతు ఆర్థికసహాయం చెయ్యాలని పార్టీని ఆర్థికంగా బలపరచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, మంజుల వాణి, ఆశ, కుసుమ, ఐతేపల్లి సాయి, రాకేష్, లోకేష్, నాగదిలీప్, బాషా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022



దసపల్లా భూములకు రెక్కలు

3 వేల కోట్ల భూముల కబ్జాకు స్కెచ్

22ఏ నుంచి తీసి వ్యాపార విస్తరణకు సిద్ధమవుతున్న రాబందులు

శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, నగరంలోని దసపల్లా భూములకు రెక్కలొచ్చాయి. సుమారు 3 వేల కోట్ల రూపాయలు ఆ భూముల్లో వ్యాపార విస్తరణకు భూ రాబందులు సిద్ధమవుతున్నాయని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. ప్రభుత్వ అతిధిగృహం దారి సర్వే నంబర్లు 1196, 1197, 1027, 1028 లలో సుమారు రెండు వేల కోట్ల రూపాయల విలువైన దసపల్లా భూములను వ్యాపార కార్యకలాపాలకు వినియోగించే అవకాశం లేకుండా 22ఏ లోనే ప్రభుత్వ భూమిగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ... నగరంలోని దసపల్లా లే అవుట్ సర్వే నంబర్లు 1196, 1197, 1027, 1028లలో 60 ఎకరాల భూములు ఉన్నాయని, వీటిలో 40 ఎకరాలు జీవీఎంసీ, వుడా, తూర్పు నావికాదళం సేకరించాయి, 5 ఎకరాలు ప్రభుత్వం వివిధ అవసరాలకు వినియోగించింది. మిగతా 15 ఎకరాల భూమి కొన్నేళ్లుగా వివాదాల్లో ఉన్నాయన్నారు. 2001లో సర్వే శాఖ దసపల్లా భూములను 22ఏ లో చేరుస్తూ జీవో 657 జారీ చేసిందన్నారు. సుమారు రెండు వేల కోట్ల రూపాయల విలువైన ఈ దసపల్లా భూములను కాజేయడానికి ప్రయివేట్ వ్యక్తులు కొన్నేళ్లుగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అధికార పార్టీ పెద్దల అండతో ఈ భూములకు ఇప్పటికే పెండింగ్ రిజిస్ట్రేషన్ జరిగిపోయిందని చెప్పారు. గతంలో అక్రమంగా ఈ భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్న 60 మంది నుంచి ఇందుకోసం ఎష్యూర్ ఎస్టేట్స్ డెవలపర్స్ ఎల్ ఎల్ పీ పేరిట రాత్రికి రాత్రి కంపెనీని ఏర్పాటు చేసి డెవలప్మెంట్ ఎగ్రిమెంట్ కుదుర్చుకున్నారన్నారు. 16 ఎకరాల విస్తీర్ణంలో 76 వేల గజాల్లో 15 అంతస్థుల భవన సముదాయాలను నిర్మించేందుకు, ఇందుకు అవసరమైతే టీడీఆర్ లు తీసుకొనేందుకు ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రకటనలో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా 2019 డిసెంబర్ 19న ప్రకటించగా ఇది జరిగిన 17 రోజుల వ్యవధిలోనే ఈ కంపెనీ ఏర్పాటు చేసి హడావుడిగా ఒప్పందం చేసుకోవడం ఇన్ సైడ్ ట్రేడింగే కిందకు వస్తుందన్నారు. ఈ భూములు నిషేధిత 22 ఏ జాబితాలో ఉన్నప్పటికీ గత ఏడాది విశాఖ సబ్ రిజిస్ట్రార్ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్లు జరగడం వాటిని తిరస్కరించడం జరిగిందని గుర్తు చేశారు. తాజాగా కొందరు ప్రభుత్వ పెద్దలతో ముడుపుల ఒప్పందాలు కుదరడంతో తిరస్కరించిన రిజిస్ట్రేషన్ లను ఆమోదించి, నిషేధిత 22 ఏళ్ల నుంచి వీటిని తొలగించేందుకు రంగం సిద్ధమవుతోందని తెలిసిందన్నారు. కారుచౌకగా కొట్టేసిన ఈ భూములలో భారీ భవనాలు నిర్మించి పది వేల కోట్ల రూపాయల వ్యాపారం చేయడానికి రంగం సిద్ధమవుతోందని ఆరోపణలు వస్తున్నాయన్నారు. యూ ఎల్ సీ పరిధిలోని ఈ భూములను తప్పుడు పత్రాలతో, ప్రభుత్వ ఉత్తర్వులతో సంబంధం లేకుండా కేవలం ఎక్స్ పార్టీ కోర్టు తీర్పుల ద్వారానే కొందరు అనుమతులు పొందారన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తూ కబ్జాదారులకు సహకరించడం దారుణమన్నారు. దసపల్లా భూములు 22ఏ నుంచి తొలిగించకుండా సుమారు రూ.2వేల కోట్ల భూముల కుంభకోణం నిలువరించి ఈ భూములను ప్రభుత్వపరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బీశెట్టి వసంతలక్ష్మి, జనసేన రీజనల్ కో ఆర్డినేటర్ నాగలక్ష్మి, నాయకులు శివప్రసాద్ రెడ్డి, కళ పాల్గొన్నారు.

నల్లల రామకృష్ణపై దాడిని ఖండించిన కందుల దుర్గేష్

శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణపై జరిగిన దాడిని కండిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ మరియు మన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు ఆయనని పరామర్శించి మీకు జరిగిన అన్యాయాన్ని పార్టీ పెద్దలు దగ్గరకి తీసుకెళ్లి జనసేన పార్టీ మొత్తం మీకు అండగా ఉండేలా చేస్తామని భరోసా ఇచ్చి పోలీస్ వారితో దీనిపై ఎంక్వయిరీ చేయించి మీకు న్యాయం జరిగేలా చూస్తామని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంయుక్త కార్యదర్శి దసం శేషారావు, మేరకచమవరం అధ్యక్షుడు కృష్ణ అర్జున్, కొంతంగి గ్రామ వార్డు నెంబర్ వేణు మరియు ఇతర జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

నిడదవోలులో ఘనంగా జనంలోకి – జనసేన

శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోజకవర్గ జనసేన నాయకులు, జనసేనపార్టీ నిడదవోలు మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకట రత్నం ఆధ్వర్యంలో రావిమెట్ల గ్రామంలో ఘనంగా చేపట్టిన జనంలోకి – జనసేన కార్యక్రమానికి అడగడుగున హారతులతో మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకట రత్నం కి స్వాగతం పలికిన రావిమెట్ల ఆడపడుచులు. జనసేన అధినేత ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలను పవనన్న ప్రజాబాటలో ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుండి నడిపించిన రావిమెట్ల గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు, నిడదవోలు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో నిడదవోలు వీరమహిళ బెల్లంకొండ పుష్పవతి, వాకా ఇంద్ర గౌడ్, ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు యామన కాశీ, మూర్తి మరియు రావిమెట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు వరద సత్యనారాయణ, వరద వీరాంరాజు, జెట్టి శ్రీను, గన్నబత్తుల సురేష్, నాయుడు సుబ్రమణ్యం, కొల్లంశెట్టి గోపి, వినయ్, పోతుల చింటు, పెరుమల్ల శ్రీను, మండల జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022



జనసేనాని నాయకత్వం అవసరం

పెదరావుపల్లి, చినరావుపల్లిలో జనంకోసం జనసేన

ప్రజల నుంచి విశేష స్పందన

శతఘ్ని న్యూస్: అశాంతి, అవినీతి పెరిగిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో నీతివంతమైన రాజకీయాలకు తెరతీసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తి నాయకత్వం రాష్ట్రానికి అవసరమని జనసేన పార్టీ ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ పేర్కొన్నారు. నాయకులు గొరపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో కొత్తవలస మండలం పెదరావుపల్లి, చినరావుపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి జనంకోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే షణ్ముఖ వ్యూహం గురించి ప్రచారం చేశారు. వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన షణ్ముఖ వ్యూహంతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రజలు స్వయం సమృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. ఇటువంటి గొప్ప ఆలోచనలు ఉన్న పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలంతా బలపరచాలని కోరారు. పార్టీ నాయకులు గొరపల్లి రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారనడానికి ఈ స్పందనే నిదర్శనమని పేర్కొన్నారు. నాయకులు వబ్బిన సన్యాసినాయుడు మాట్లాడుతూ భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ గురించి ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీనిపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తూరిబిల్లి విజయ్ కుమార్, మల్లువలస శ్రీను, నక్కరాజు సతీష్, రుద్ర నాయుడు, రామ కాశీ, మదిన రాజేష్, చందక హర్ష, మదిన రమేష్, టి.దేవీ ప్రసాద్, జి. గౌరీ నాయుడు, ఏడువాక రాజు, గొరపల్లి వెంకటరావు, పెంటకోట శ్రీను, ముచ్చ శ్రీను, ఇరోతి రమణ పాల్గొన్నారు.

కంచికచర్ల జనసైనికుల పిర్యాదు

శతఘ్ని న్యూస్: నందిగామ, జనసేన పార్టీ అధినేత చిత్రపటాన్ని చించారని జనసేన పార్టీ జెండా తొలగించారని మరోసారి జనసేన పార్టీ నాయకులు పోలీసులను ఆశ్రయించారు. మండలంలోని బత్తినపాడు గ్రామంలో ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జండా దిమ్మని ఏర్పాటు చేసి ఆపార్టీ జిల్లా నాయకులు బండి రామకృష్ణ చేతుల మీదుగా ఆ పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉన్న పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కోసి తొలగించారు. ఈ సందర్భంగా బత్తినపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వేసిన పూలదండలు సైతం తొలగించినట్లు జనసేన పార్టీ కార్యకర్తలు గుర్తించారు. ఈ విషయమై సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాయిని సతీష్ ఆధ్వర్యంలో కంచికచర్ల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్లను గుర్తు తెలియని వ్యక్తులు చించడంతో కందిచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని మరోసారి మండల పరిధి అయిన బత్తినపాడు గ్రామంలో ఇదే విషయం మరోసారి జరగడం ద్వారా అధికార పార్టీ నాయకులు తమన ఆపేవారు లేరన్నట్లు వ్యవహరిస్తున్న తీరు మండలంలోని ప్రజలందరూ గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీకైనా సమాన హక్కులు ఉంటాయని అధికార పార్టీ నాయకులు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నప్పటికీ సమన్వయం పాటించాలని సూచించినట్లు ఆయన తెలిపారు. పోలీసు వ్యవస్థపై నమ్మకం ఉందని బత్తినపాడు గ్రామంలో జెండాను తొలగించి బ్యానర్లు చించి అంబేద్కర్ విగ్రహానికి వేసిన పూలదండలను తీసివేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ నాయకులు పూజారి రాజేష్, మండల సంయుక్త కార్యదర్శి గొర్రెముచ్చు రాజు, మండల ప్రధాన కార్యదర్శి పి.ప్రసాద్ కార్యదర్శి తేజ, ముప్పాళ్ల వేణు, కె తిరుమలరావు, కుర్ర నాని, మణికంఠ, నవీన్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

పొడగట్లపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన బండారు శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలోని, రావులపాలెం మండలం, పొడగట్లపల్లి గ్రామంలో ఇటీవల కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైన సుమారు 8 మంది కుటుంబాలను కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పరామర్శించి,పలువురుకష్టసుఖాలనుఅడిగితెలుసుకునివారికిమనోధైర్యాన్నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటిగా కలిసిన వారి కుటుంబం శనగపూడి గిరీష్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. రెండవదిగా చిలకమర్తి రామ్మూర్తి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. మూడవదిగా గండి సత్యవతి వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. నాలుగవదిగా మారే సత్తయ్య వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. ఐదవదిగా హనుమంతు సోమయ్య వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. ఆరవదిగా పులగం శ్రీను వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. ఏడోదిగా మామిడిపల్లి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. ఎనిమిదవదిగా కుండేపర్తి నాగరత్నం కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. ఈ 8 కుటుంబాల వారి కష్టసుఖాలను ఎంతో ఆత్మీయతతో వింటూ, కుటుంబ పెద్దలు లేని లోటు చాలా బాధాకరమని వారికి ఘనంగా నివాళులర్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల ప్రముఖ నాయకులు నంబు రవికుమార్, వీటి రాజు, పులగం ప్రసన్నకుమార్, జనిపి రెడ్డి సూరిబాబు, చిలకమర్తి శివ, కొండేపర్తి శ్రీను, చొక్కా రాజేష్, యర్రంశెట్టి బాబి, సుంకర రాజేష్, కనాసి గణేష్, గండి శ్రీను, దాసిరెడ్డి సుబ్రహ్మణ్యం, ప్రముఖ ఆలమూరు మండల సీనియర్ నాయకులు మూలస్థానం గ్రామస్తులు సలాది జయప్రకాష్ నారాయణ (జెపి) ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

పాయకరావు పేటలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట, జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో గత నాలుగు రోజులు నుంచి జనసేన పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల జనసైనికులకు తెలియజేసి పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి ఈ "నా సేన కోసం.. నా వంతు" కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్ళేలా కృషి చేయవలసిందిగా జనసైనికులు సహకారం అందించాలని గెడ్డం బుజ్జి కోరడం జరిగింది. అనంతరం నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా వారి అకౌంట్ నుండి పార్టీకి విరాళాలు అందించి "నా సేన కోసం.. నా వంతు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022

కొల్లివలస రోడ్ల దుస్థితిపై కలెక్టర్ కి పిర్యాదు చేసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గం, సంత కొల్లివలస జంక్షన్లో రోడ్ల దుస్థితిపై సోమవారం జనసేన పార్టీ నాయకులు సంతోష్ నాయుడు, సంగం నాయుడు, గడే కిషోర్ మరియు అంపిలి విక్రమ్(ఎంపీటీసీ) స్పందనకి వెళ్లి నేరుగా కలెక్టర్ కి సమస్య చెప్పడం జరిగింది. గుంతలు వలన చాలా మంది ప్రజలు పడిపోతున్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని జనసేన పార్టీ ద్వారా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

భద్రాచలంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

శతఘ్ని న్యూస్: ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో జిల్లా విద్యార్థి నాయకులు పొంది వంశీ అధర్వంలో సోమవారం జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేయటం జరిగింది. మరియు జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో జనసైనికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యునికి భరోసా ఇచ్చిన పాయకరావుపేట జనసేన

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గంలో ఎస్ రాయవరం మండలం భీమవరం గ్రామంలో క్రియాశీలక సభ్యుడు మాడాగల ప్రసాద్ కి ఒక నెలముందు జరిగిన బైక్ ప్రమాదం వలన కాలుకి 3 ఆపరేషన్లు జరిగాయి. ఈ విషయం తెలుసుకొని భీమవరంలో జనసైనికులు వెళ్లి ధైర్యం చెప్పి త్వరలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మన కోసం ప్రవేశపెటిన క్రియాశీలక సభ్యత్వానికి కావలసిన పత్రాలు అన్నీ సమర్పించడం జరిగిందని అందువలన త్వరలో చెక్ అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి బాలకృష్ణ, భేశెట్టి సతీష్, థకాసి కిషోర్, మాడాగల రాజు, జంపా దొరబాబు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

హద్దులు లేని అభిమానం



శతఘ్ని న్యూస్: అనపర్తి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ బలోపేతం చేసే దిశలో తన వంతు బాధ్యతగా ప్రస్తుతం న్యూజిలాండ్ లో నివాసం ఉంటున్న అనపర్తి నియోజకవర్గం సంపర గ్రామం చెందిన కొండేపూడి బాబురావు కుమారుడు కొండేపూడి అచ్చియ్య (ఎన్నారై) 9,999/- రూపాయలు జనసేన పార్టీకి విరాళం ప్రకటించి అభిమానానికి హద్దులు లేవని చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నారై అచ్చియ్యకి అనపర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ జనసైనికుల తరపున అభినందనలు తెలిపారు.

కృష్ణంరాజుకు నివాళులర్పించిన అమలాపురం జనసేన

శతఘ్ని న్యూస్: అమలాపురం, మాజీ కేంద్రమంత్రి, ప్రముఖ సినీ దిగ్గజం ఉప్పలపాటి కృష్ణంరాజు మరణానికి చింతిస్తూ సోమవారం అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ప్రాంగణంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, ఆర్.డి.యస్.ప్రసాద్, బట్టు పండు, నాగ మానస, డి.యస్.యన్.కుమార్, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, తిక్కా సరస్వతి, చేట్ల మంగతాయారు, కరాటం వాణి, వానపల్లి దేవి, కర్రి లక్ష్మి దుర్గ, నాని, సతీష్, మణికంఠ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లంగోళ్ళ రంగారావు విగ్రహావిష్కరణలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్పర్సన్ శ్రీమతి పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి తండ్రి కీ.శే పిల్లంగోళ్ళ రంగారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిన పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు.



జెడ్డా శ్రీనుకి మనోధైర్యాన్నిచ్చిన ప్రత్తిపాడు జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు గ్రామస్థులు మెగా అభిమాని, సీనియర్ నాయకులు జెడ్డా శ్రీను కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకున్న జనసేన నాయకులు గోపిశెట్టి శ్రీను స్పందించి నియోజకవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్(బాబి) చేతుల మీదుగా వారిని పరామర్శించి ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడేలా నిత్యావసరాలను మరియు రూపాయలు 10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల మండల అధ్యక్షులు గాబు సుభాష్, ప్రత్తిపాడు జనసేన నాయకులు లాజర్, బొబ్బర్ల చిన్ని, కొండవీధి జనసైనికులు, పల్లపు వీధి జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022

జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన దారం అనిత

శతఘ్ని న్యూస్: హైదరాబాద్, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని హైదరాబాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నా సేవకు నా వంతు" అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముందుకు వెళ్తోందని ఒక్కో నియోజకవర్గం నుండి సుమారు 30,000 మందిని పార్టీకి అనుసంధానం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళాలని ఆమె కోరారు.

నాదెండ్ల మనోహర్ మైలవరం పర్యటన

జయవంతం చేయాలని పిలుపునిచ్చిన అక్కల గాంధీ

శతఘ్ని న్యూస్: విమైలవరం, ఇటీవల ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుడు మేకల రాజా కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్, జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ చేతుల మీదగా జనసేన పార్టీ 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ ను అందజేయడం జరుగుతుందని, కావున మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు బుధవారం ఉదయం 9 గంటలకు తుమ్మలపాలెం గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి తప్పకుండా అందరు హాజరవ్వాల్సిందిగా కోరుచున్నామని మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామమోహనరావు(గాంధీ) పిలుపునివ్వడం జరిగింది.

జనసేనాని ఆదర్శంగా రాజాంలో రైతు భరోసా

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం, రేగిడి మండలం, నాయిరాలవలస గ్రామపంచాయతీలో పరిధిలో గల రెడ్డి పేట గ్రామంలో, కౌలురైతుల కోసం పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రను స్ఫూర్తిగా తీసుకొని, గ్రామంలోని సెంటు భూమిలేని 7 గురు కౌలు రైతులకు, ఒక్కొకరికి 5000 రూపాయలు పెట్టుబడి సాయంగా రెండో విడతగా ఆదివారం "వావిలపల్లి కిరణ్" ఆర్థిక సాయం చేయడం జరిగింది. మొదటి విడతలో నాయారాలవలస గ్రామంలో పది మంది కౌలు రైతులకు ఒక్కొక్కరికి గతంలో 5,000 చొప్పున కౌలు రైతు భరోసా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం జనసేన నాయకులు ఎన్ని రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ని రాజు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వావిలపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి జనసైనికుడు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ని రాజుతో పాటు అన్ననాయుడు, కె.వి.ప్రవీణ్, గోవిందు, అప్పల నాయుడు, ప్రసాద్, హేమంత్, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

ఐద్వా 20వ ఎన్టీఆర్ జిల్లా మహాసభలకు బొలియశెట్టి దంపతుల సహకారం

శతఘ్ని న్యూస్: ఐద్వా 20వ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు కొండపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 14, 15 తేదీన జరుగుతున్న సందర్భంగా హెచ్పిసిఎల్ కాంట్రాక్టర్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ దంపతులు మూడు 25 కేజీల రైస్ బ్యాగులు, 10 కేజీల కందిపప్పు రూపాయలు 5000/– ఆర్థిక సహాయాన్ని మహాసభల నిమిత్తం ఐద్వా టౌన్ కమిటీ కార్యదర్శి లింగాల పార్వతి మరియు సహాయ కార్యదర్శి సామల వెంకట్రావమ్మలకు అందజేశారు.

నాదెండ్ల సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వినిసమక్షంలో పాలకొండ నియోజకవర్గం నాయకులు గర్బాన్ సత్తిబాబు ఆధ్వర్యంలో సీతంపేట మండలం, దోనుబాయ్ కి చెందినటువంటి రిటైర్డ్ యస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ కోరంగి నాగేశ్వరావు, మంగళాపురంకి చెందిన జల్లు సోంబాబు, ఆయన సతీమణి శ్రీమతి జల్లు శ్రీదేవి, వైస్సార్సీపీ పార్టీ నుంచి సోమవారం మంగళగిరి పార్టీ ఆఫీస్ లో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జానీ, వెంకట్ రమణ, నరేంద్ర, దీపక్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022



పాయకరావుపేటలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం, జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో అందరూ పాలుపంచుకుని పార్టీని బలోపేతం చేసేందుకు సహకరించి పార్టీలో భాగస్వాములవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు పాయకరావుపేట జనసేన పార్టీ నియోజకవర్గ జనసేన నాయకులు శివదత్ బోడపాటి కోరడం జరిగింది. పార్టీని బలోపేతం చేయడం ద్వారా జనసేన అధినేత ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో రెండవరోజు పవనన్న ప్రజాబాట

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గం, జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా రెండవ రోజున 1వ వార్డ్ డివిజన్ శాంతినగర్ లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అధ్యయనం చేసిన నలిశెట్టి శ్రీధర్ ఆ సమస్యల పట్ల తమ వంతు పోరాటం చేస్తామని శాంతినగర్ ప్రజలకు భరోసా కల్పించారు. ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ డ్రైనేజీ మరియు మంచి నీళ్ళు మొదలగు ప్రాథమిక సౌకర్యాలు కూడా లేని ఈ ప్రాంతంలో ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకోవడం జరిగింది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మంచి మనసున్న పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజల సమస్యలన్నీ తీర్చగల శక్తి ఒక పవన్ కళ్యాణ్ కి మాత్రమే ఉన్నదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దాడి భాను కిరణ్, సురేంద్ర, వంశీ, చంద్ర, సురేష్, అనిల్ రాయల్, నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రైతులు చేస్తున్న మహాపాదయాత్రకు సంఘీభావంగా పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: అమరావతి రాజధాని రైతులు చేస్తున్న దీక్ష 1000 రోజులు అయిన సందర్భంగా ఈరోజు "అమరావతి నుండి అరసవల్లి పాదయాత్ర 2.0" వరకు రైతులు పాదయాత్ర మొదలు పెట్టారు. ఈ పాదయాత్ర మొత్తం 60 రోజులలో పూర్తి అవుతుంది. రైతులు చేస్తున్న ఈ మహాపాదయాత్రకు సంఘీభావంగా జనసేన పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని రైతులు మద్దతుగా వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కడప మాణిక్యాలరావు, నారదాసు రామచంద్ర ప్రసాద్, యర్రగోపుల నాగరాజు, శిఖా బాలు, కొర్రపాటి నాగేశ్వరరావు, నెల్లూరు రాజేష్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

క్రౌడ్ ఫండింగ్ తో కనెక్ట్ అవ్వండి పారదర్శక పాలనలో భాగస్వాములవ్వండి

విలువలు, విశ్వసనీయతకు మారుపేరు పవన్ కళ్యాణ్
పవన్ కళ్యాణ్ కు పట్టం కట్టండి
కార్వేటి నగరం మండల ప్రజలకు విజ్ఞప్తి చేసిన జనసేన ఇంచార్జి డా.యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు, జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా. యుగంధర్ పొన్న కార్వేటి నగరం మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

బోనకల్ అఖిలపక్ష సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి డేవిడ్

శతఘ్ని న్యూస్: బోనకల్ తెలంగాణ విలీన జాతీయ సమైక్యత వార్షికోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఎంపీపీ ఎంపీడీవో ఎస్సై ఎంఆర్ఓ అధికారుల అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో భాగంగా జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రామ్ తాళ్ళూరి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి దుంపాటి శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మిరియాల రామకృష్ణ ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేగల రామచంద్రల సూచన సలహాలతో అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న బోనకల్ మండల అధ్యక్షులు తాళ్లూరి డేవిడ్. ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ ఏదైతే తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో పాల్గొని అంగ్లేయుల నిజాముల మీద తిరుగుబాటు చేసి మనందరికీ స్వేచ్ఛను కల్పించి వారి ప్రాణాలు లెక్క చేయకుండా పోరాడి వారి ప్రాణాలను అర్పించిన మహానుభావులు అందరికీ జనసేన పార్టీ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామని అదేవిధంగా మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలను తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబాలకు పింఛన్ రూపంలో ఆదుకోవాలని వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. వారికి కుటుంబాలకి న్యాయం జరిగిన రోజే నిజమైన తెలంగాణ మలిదశ విలీన సమైక్యత వార్షికోత్సవ రోజులు అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ జానీ పాషా, అఖిలపక్ష పార్టీల అధ్యక్షులు గ్రామ సెక్రెటరీలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022

చెన్నూరు గ్రామంలో పర్యటించిన పెడన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గం, పెడన మండలం, చెన్నూరు గ్రామంలో ఎస్టి(యానాదులు) సోదరులు గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించి, గణపతి నిమజ్జనం రోజున అత్యంత వైభవంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ యొక్క మోటివేషనల్ స్పీచ్ లతో ఆధ్యాంతము ఆ గణనాధునిపై భక్తితో, పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో నిర్వహించిన కార్యక్రమం సోషల్ మీడియాలో పెద్ద సంచలనమే సృష్టించింది. ఆ విషయాన్ని తెలుసుకుని పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు సోమవారం చెన్నూరు గ్రామంలోని ఎస్టీ కాలనీ సందర్శించి వాళ్ళను అభినందించడం జరిగింది. జనసేన నాయకులకు ఎస్టి సోదరులు ప్రేమతో స్వాగతం పలికారు. తదుపరి జనసేన నాయకులు కాలనీ సమస్యల గురించి తెలుసుకొనుటకు కాలనీలో తిరగడం జరిగింది. చెన్నూరు ఎస్ట్(యానాదుల) కాలనీకి సరైన రోడ్డు మార్గం లేదు. మంచినీటి సౌకర్యం కాదు. ఎన్నికల సమయంలో మాత్రమే మా కాలనీకి రాజకీయ నాయకులు వస్తారని, నెరవేర్చని హామీలు ఇచ్చి వెళతారని కాలనీవాసులు చెప్పడం జరిగింది. ఆ కాలనీలో సుమారు 30 కుటుంబాలు కేవలం ఏడు ఇళ్ళల్లో జీవిస్తున్నారు. ఒక్కొ ఇంటిలో మూడు కుటుంబాలు వరకు నివాసం ఉంటున్నారు. గృహ నిర్మాణ శాఖ బాధ్యతలు చేపట్టిన మంత్రి జోగి రమేష్ మాది పేదల ప్రభుత్వం. 30 లక్షల గృహాలను ఆంధ్ర రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లకు జగనన్న కట్టిస్తున్నారని ఉకదంపుడు ఉపన్యాసాలు చెబుతారు. మంత్రి నియోజకవర్గంలోనే 30 కుటుంబాలు కేవలం ఏడు ఇళ్లలో నివసిస్తున్న విషయం మంత్రికి తెలియదా? అదే కాలనీకి చెందిన చెట్టు రాజారావు (1945లో పుట్టిన) అనే వృద్ధుడికి పెన్షన్ రావడం లేదు. ఈ విషయం కూడా మంత్రి దృష్టికి రాలేదా? పెళ్ళి దుస్తుల వేషధారణలో, హాస్పటల్లో ఉన్న పేషెంట్లకు కూడా ఆస్పత్రికి వెళ్ళి పెన్షన్ ఇస్తున్నట్టు ఫోటోలకు ఫోజులిచ్చే వాలంటరీ వ్యవస్థ చెన్నూరులో పనిచేయడం లేదా? చెన్నూరు ఎస్టి(యానాదుల) కాలనీకి సమస్యలపై స్థానిక ఎమ్మెల్యేగా కం మంత్రి అయిన జోగి రమేష్ వెంటనే స్పందించి వారి సమస్యలు తీర్చవలసిందిగా జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్ వి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి దేవేందర్, సీట్ల నవీన్ కుమార్, బత్తిన నరేష్, పినిశెట్టి రాజు, పుప్పాల పాండురంగారావు, పుప్పాల సుబ్బారావు, పాశ్యం నాగమల్లేశ్వరరావు, కాజా మణికంఠ, ముద్దినేని రామకృష్ణ, కనపర్తి వెంకన్న, మర్రె సీతారాం, నల్లమోతు అశోక్ (నాని), యర్రంశెట్టి రాము, యర్రంశెట్టి రేకేష్ పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

మూడు సంవత్సరాలకి కళ్యాణమస్తు పథకం గుర్తురావడం హాస్యాస్పదం

శతఘ్ని న్యూస్: విజయవాడ, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయిన తరువాత ముఖ్యమంత్రికి వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం గుర్తురావడం హాస్యాస్పదమని జనసేన పార్టీ నాయకులు దోమకొండ అశోక్ అన్నారు. కళ్యాణమస్తు పథకానికి 10వ తరగతి పాస్ అయి ఉండాలని కండిషన్స్ పెట్టిన వైసిపి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాను.

అక్టోబర్ 2 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నాం మన్న కళ్యాణమస్తు పథకాన్ని, గడిచిన మూడు సంవత్సరాలలో పెళ్లి చేసుకున్న పేదింటి ఆడబిడ్డలకు అమలు చేయరా? వారికి వర్తించదా? జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి! అమ్మబడి కావాలి అంటే కండిషన్స్ అప్లై, చేయూత కావాలి అంటే కండిషన్స్ అప్లై, జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఇలా పేద ప్రజలకు ఇచ్చే పథకాలకు అర్థం లేని కండిషన్స్ అప్లై పెట్టారు. జగన్మోహన్ రెడ్డికి సూటి ప్రశ్న: మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత కండిషన్స్ లేకుండా ఏ ఒక్క పథకం అయినా సరే పేద ప్రజలకు అందిందా? అని సూటి ప్రశ్న వేస్తున్నా అని అన్నారు.

ముందు రోడ్లు వేయండి అప్పుడు పథకాల గురించి మాట్లాడండి: సుభాని

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, జనసేన పార్టీ వింజమూరు మండలం ఉపాధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి నా చిన్న విన్నపం అయ్యా ముఖ్యమంత్రి గారు ముందుగా మీరు చేయాల్సింది పథకాల గురించి కాదు ముందు రోడ్లు వేయండి అయ్యా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముందుగా ఉదయగిరి నియోజకవర్గంలో ఆత్మకూరు నియోజకవర్గంలో రోడ్లు చాలా దారుణంగా తయారయ్యాయి వింజమూరు నుంచి ఆత్మకూరుకి వెళ్ళాలంటే అతి దారుణంగా ఉన్నాయి రోడ్లు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు గర్భిణీ స్త్రీలైతే ఆత్మకూరు హాస్పిటల్ కి వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు దయచేసి ఆ రోడ్డును వేయాలాచినదిగా కోరుకుంటున్నామని మీరు ముందు పథకాలు గురించి కాదు అయ్యా ముఖ్యమంత్రి ముందు రోడ్లు వేయండి అప్పుడు పథకాల గురించి మాట్లాడండి ఒక్కవేళ మీరు వింజమూరు నుండి ఆత్మకూరు రోడ్డు వేయకపోతే మేము జనసేన పార్టీ తరుపున ప్రజల తరుపున పెద్ద ఎత్తున ధర్నాలకు దిగుతాం అని సుభాని తెలియజేసారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 సెప్టెంబర్ 2022



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)



JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam